The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam s Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదారాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) SATERDAY 21-1-33

ఒకవారమునకు ముందుగా ప్రకటనలకు వెలకు కనిపించి

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ ఆంగీరస సం॥ పుష్య బ॥ ౧౦ శనివారము ౧౯-౪-౧౩౪౨ ఫ॥ { సంచిక ౭

హరిజన దేవాలయ ప్రవేశము

దక్షిణాదేశమందు జి. కే. దేవధరుగారు కనుగొన్న విషయములు

దక్షిణాపథమందు సంచారము సల్పి జి. కే. దేవధరుగారు జనవరి ౧౬-వ తేదీనాడు మహాత్ముని సందర్శించి తమ యనుభవములను నివేదించిరి. దేవధరుగారు చెప్పిన విషయములలో క్రిందివి గలవు.

మలబారులో పూర్వాచార పరాయణులను బ్రాహ్మణులు మాత్రమే గాక అబ్రాహ్మణులుగూడ దేవాలయ ప్రవేశ సమస్యకు ప్రతికూలురు. అయినప్పటికిని చదువుకొన్న వారిలో నేమి చదువుకొననివారిలో నేమి యువకులు మాత్రము ఉత్సాహముతో అనుకూల్యము చూపుచున్నారు. ఒక ప్రసిద్ధ నంబూద్రి తన కుటుంబమందలి యువకులందరు దేవాలయ ప్రవేశ సమస్య విషయమున తనకు ప్రతికూలురై యున్నారని దేవధరుగారితో జెప్పిరి. గురువయ్యూరు త్రివేంద్రము తిరుచునాపల్లులలో కాలేజీలలో చదువు విద్యార్థులే విశేషముగా హరిజనోద్ధరణోద్యమమునకు చేయూతగ నున్నారు.

మహాత్ముడు కళాశాలలలో చదువు విద్యార్థుల శ్రద్ధకు మెచ్చుకొనెను. వారి సహాయము లేనిచో ప్రజాభిప్రాయమును అంత చక్కగా కదనొనియుండుటకు సాధ్యమైయుండెడిది కాదని మహాత్ముడు ఒప్పుకొనెను.

దేవధరుగారు మరియొకవింతను చెప్పిరి. ఒక ప్రసిద్ధుడైన రాజున్ను మరికొందరు దేవాలయ ట్రస్టీలును హరిజన దేవాలయ ప్రవేశోద్యమమును రష్యాలోవలె బోల్షెవిస్టుల కుట్రలతో సంబంధము గలదని తలచి దేవధరుగారిని విశ్వాసహీనత యుద్యమముతో చేరకరని యడిగిరట.

"హరిజన సేవ యను గొప్ప సాంఘికోద్యమములో రాజ్యతంత్రముల వ్యాపారము ఒకభాగము"

అని దేవధరుగారు అందుకు జవాబిచ్చి

దంతవైద్యుడు

డాక్టరు బి వెంకట్రావు

ఎల్ ఎమ్ పి ఎల్ డి ఎస్ సి (మద్రాసు)

సివిల్ ఆసుపత్రి (దక్షిణ) [illegible]

ఇక్కడచేసే చికిత్సలు —

[illegible] శస్త్రచికిత్స [illegible] చేయుదుము. పండ్లను వెండి, బంగారము లతో [illegible] పూడ్చబడును. పండ్ల వికారములను సంచేయుదుము. [illegible] కదులుచున్న పండ్లను గట్టి చేయుదుము. "పయోరియా" (పండ్లనుండి చీముకారుట) అను జబ్బును నయముచేయుదుము. బాధ లేశమాత్రము లేకుండ [illegible] తీసివేయుదుము. పూడిపోయిన పండ్లకు బదులు [illegible] కట్టి నయము చేయుదుము. వాటితో కఠినమైన పదార్థములను కూడ నమలవచ్చును. బంగారపుపండ్లు పూసి [illegible] లేనందున మామూలు పండ్లవలె కట్టగలము. [illegible] వైద్యము నయము చేయుదుము.

రాజమార్గము

• ఆరోగ్యభాగ్యఐశ్వర్యములకు •

ఆతంకనిగ్రహ మాత్రలు

దేహము, [illegible] రక్తము [illegible] [illegible] దోషవ్యాధిని [illegible] చేయును.

[illegible] మాత్రలుగల [illegible]

ఇతర విశేషములు [illegible] వ్రాసిన [illegible] పంపబడును.

కామశాస్త్రము

[illegible] పేరు [illegible]

చిరునామా:—

ఆతంకనిగ్రహఫార్మసి,

26 [illegible] మద్రాసు

ఖుబూలియతులు

[illegible]

క్రొత్త పద్ధతులు, మొదలగు [illegible] తయారు చేసియున్నాము. ప్రతులు [illegible] లేదు. ఆలస్యముచేసిన దొరకనేరవు. [illegible] న్నాము. [illegible]

గోలకొండ పత్రికాఫీసు

హైదరాబాదు

క్రొత్త సంవత్సరపు క్యాలెండరు

ఉచితము

మీకు అందమైన క్రొత్త సంవత్సరపు [illegible] కావలెనని కోరికయున్నచో మాకు [illegible] [illegible] పోస్టుకార్డునైనా [illegible] విలాసము [illegible] పంపుడు. ఆ విలాసములు సరిగ్గా [illegible] సంకల్పించే మీకు ఒక అందమైన క్యాలెండరు ఉచితముగా పంపగలము. [illegible] కూడా పోస్టేజి [illegible] సంపన్న లెను.

[illegible] —

[illegible]

[illegible]

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో స్వర్ణపతకము [illegible]

బలహీనులు వృద్ధులు స్త్రీలు బాలురు సేవించతగిన [illegible]

ఆయుర్వేద ఔషధములు

జాండు ZANDU

జాండు ద్రాక్షాసవ

రుచికరమైన శరీరమునకును, మెదడునకు బలమిచ్చును

జాండు అశోకారిష్టా

స్త్రీల అర్తవదోషములకు [illegible] వంటిది

జాండు బాలశూలాక్షీర

పిల్లలరోగములకన్నిటికిని సంజీవిని [illegible]. నిరపాయ రుచికరమైనది ప్రతియింట నుండతగినది.

జాండు కేసరిజీవన్

[illegible] ఎల్ల బలహీనులకై [illegible] [illegible]

జాండు ఆయుర్వేద వైద్యశాల లిమిటెడ్ బొంబాయి

నైజాంరాజ్యపు సోల్‌ఏజంటు. } సి. మూల్‌చంద్ స్టేషన్ రోడ్డు సికింద్రాబాద్

సబుఏజంట్లు:— ఎం. పి. [illegible] సికింద్రాబాదు.

మోహన్ [illegible] హైదరాబాదు

[illegible] హైదరాబాదు

సి. గోపాలరావు [illegible] హైదరాబాదు.

వైద్యవిద్వాన్ డాక్టరు సి. [illegible] [illegible]

నైజాంరాజ్యమందు సబుఏజంట్లు కావలెను. వ్యాపార పద్ధతులు తెలియజేయబడును. [illegible] కోరినవారికి ఉచితము. మా సోల్ ఏజన్సీయందు [illegible] గల రాజవైద్యులు రోగులను పరీక్షించి తగిన మందు లివ్వబడును.

రాజవైద్య బి. టి. వెంకటాచార్యులు. కర్నల్ [illegible] } సి. మూల్‌చంద్ సోలుఏజంటు

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టర్డు)



ఈ [illegible] [illegible] [illegible] ఇంగ్లీషు మరియును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] దాక్టరుడి. ఎన్. జసానిః [illegible] బొంబాయి

Sole Manufacturer — Dr. D. N. JASANI 137 Kika Street, Gulalvad, Bombay, 4

Agents.— సి. మూల్‌చంద్ [illegible] సికింద్రాబాదు

గురువయ్యూరు దేవునికి అంటరానిది భార్య

నేనాని జాంబవంతుడున్ను నిమ్న జాతుల మూలపురుషుడు

సాధకసిద్ధాన్తస్థాపనవర్తనము

దేవాలయముల [illegible] కి హరిజనుల [illegible] రానిచ్చుటకు ఏర్పాటుచేయు బిల్లులకు రాజప్రతినిధిగారిని అనుమతియ్యవల సినదని కోరుచు సికింద్రాబాదునందలి సాధకసిద్ధాన్తసంఘము (బాలకృష్ణరావు, బి. ఏ. బి యల్) గారు క్రిందవ్రాసి యుండురీతిని తంతివార్త. తర్వాత నొకజాబును పంపినారు.

తంతివార్త

„ఇపుడు దేశములందు సంఘము పరివర్తనము జెందు చున్నది. మహాత్ముసియు [illegible] గారు [illegible] లేకయే యీపరివర్తనము జరుగుచున్నది. భూసేవలు సముద్రసేనలు ఆకాశసేనలు కలిసి చేయగల్గిన శాంతి సంరక్షణకంటె నెక్కు వశాంతి సంరక్షణము మహాత్ముని [illegible] వలన సమ కూరుచున్నది. ఈసంరక్షణమునకు [illegible] అవతార పురుషుడు భగవంతుడు శ్రీకృష్ణ [illegible] [illegible] బడినవారును, నీచస్థితియందున్న [illegible] హరిజనులను నశించుచున్న జాతి [illegible] స్వయముగా నవతరించి యుండవచ్చును. [illegible] తప్పక జయము చేకూర గలదు. దేవాలయప్రవేశ [illegible] బిల్లులకు అను మతినిచ్చెదరుగాక [illegible] భక్తితో ప్రార్థించుచు న్నాను. దేవాలయము [illegible] సంస్కరణలకు సంబం ధించినవిషయములను [illegible] అనుబట్టి నిర్ణయింప వలయును. అధిక [illegible] ననుసరింపవలెను. ఇప్పుడు ఎవరో [illegible] మాత్రమే ప్రతినిధు లరు. నేనుకూడ [illegible] ఘటనము హిందూ మతముయొక్క మూల [illegible] ప్రకారము, [illegible] రాధారము. హరిజ [illegible] ఇందుకొరకు [illegible]నము. గురువయ్యూరు [illegible] దేవుడగు శ్రీ కృష్ణభగవానుని భార్య [illegible] యిపుడు అంటరాని వారని యెంచబడు వర్ణమునకు చేరియుండిరి రామాయణము లో చెప్పబడిన నేనాని జాంబవంతునియొక్క కుటుంబమున కు జెందిన జాంబవతీదేవి శ్రీకృష్ణునిచే పెండ్లికొబడియుండెను. మాదిగలనబడు అంటరానివారికి ఆసేనానిమూలపురుషుడు. సనాతనులమతమేకనుక సత్యమగుచో అంటరాని యువతిని ఒకభార్యగావించుకొన్న గురువయ్యూరుదేవునికి శాశ్వతమైన పోక్షణావసరము. ఈవిషయమునకు శాస్త్రీయమును చారిత్రి కమునగు నిదర్శనములను వ్రాసి పోస్టుద్వారా పంపు చున్నాను.

జాబు

నేను తమకు ఈరోజునపంపిన టెలిగ్రాముయొక్క ఒకకాపీని యిందులో బంపుచున్నాను చిత్తగించి తమకాల మును అతిక్రమించుచున్నందుకు క్షమించెదరుగాక! ఇప్పుడు పంపువిషయము హరిజనులకు ముఖ్యముగనుకను ప్రభుత్వము వారు అనేకపర్యాయములు తాము [illegible] హరిజనులమును చెప్పియున్నందువల్లను నేనిట్లు ప్రార్థించుటకు పూనితిని.

తమరిగొప్పహోదాను నాయల్పతను జూచినన్ను జెప్పు కొనుటకు తప్పుద్దము నే ప్రయోగించుటతగినది. కానివిషయము శాస్త్రీయమైనందువలన అస్పష్టపుపదము నుపయోగించిన నేగాని నేను నాయభిప్రాయములను నిరాటంకముగా చెప్పజాలను. ఇందుకు తమరు క్షమించెదరుగాక.

ఇప్పుడు అస్పృశ్యులనబడువారి [illegible] గురువయ్యూరుదేవాలయమందు దేవుడగు కృష్ణభగవానుని భార్యలలో నొకతెయని టెలిగ్రాములో నేను చెప్పియుం డుట విపరీతముగా నుండును. అందుకు నిదర్శనములను తెలి పెదనని విన్నవించియుంటిని నేను చెప్పినదానిని ఋజావు చేయుటకు యీక్రిందివిషయములను పొందుపరచుచున్నాను.

రామాయణయుద్ధప్రసిద్ధుడగు జాంబవంతుని కుటుం బమునకుజెందిన జాంబవతీదేవిని శ్రీకృష్ణుడు పెండ్లాడియుం డెనని హిందువుల మతగ్రంథములందున్నది. జాంబవంతుడు ఎలుగుబంట్లనాయకుడని తెలుపబడియున్నది. రామాయణము లో కోతులయొక్కయు ఎలుగులయొక్కయు సేనలు ఆవ నేమో పరిష్కరింపగలిగినవనియే నేను నమ్ముచున్నాను ఇందున్న శాస్త్రసిద్ధాన్తమును „వర్గ” సిద్ధాన్తమందురు. వర్గ సిద్ధాన్తమందు ముఖ్యవిషయమేమనగా ఒకజాతిలోగాని వర్గ ములోగాని యుండువారు తాము ఏదోయొకమృగముయొక్క యో పక్షియొక్కయో చెట్టుయొక్కయో సంతానమునుండి వచ్చినట్లు భావింతురు. ఈసందర్భమున హెర్బర్టుస్పెన్సరు గారు చెప్పిన వర్గసిద్ధాన్త వివరణమును నే నంగీకరింతును ఆగొప్పతత్వవేత్త ఆసిద్ధాన్తము పేర్లకు విపరీతమైన వి చెప్పుటవలన యేర్పడినదని నిరూపించినాడు. ఇట్లు జరిగి యుండును ఒకడు కొన్ని [illegible] గుణములను కలిగియుండుటచే అతనికి మృగముయొక్కయో పక్షియొక్క యో పేరువచ్చును. ఎవడైనను పరాక్రమవంతుడు సింహము పేరచెప్పబడుచుండెను. అతనికి [illegible] తమను సింహముమూలపురుని తలచుట సంప్రదాయమయ్యెను. తమకు సింహమని ప్రశంసింపబడిన పురుషుడు [illegible] విషయ ము మఱపునందు పడగా, [illegible] గొంగ్రదసంతతి యనునమ్మకము ఉదయించెను [illegible] „బ్రిటిషుసింహము” „రష్యాఎలుగు” „జర్మనుగ్రద్ద” యను పలుకుబడులను మన ము వినుచు నేయున్నాము. [illegible] వర్గసిద్ధాన్తమే కార ణమని తలగవలెను. [illegible] సహాయముతో, సేనాని యగు జాంబవంతుడు [illegible] „ఎలుగుగొడ్డు” అను ప్రసిద్ధిచే కూటువు [illegible] వచ్చును. కపినాయకు డగు హనుమంతుని విషయమునను [illegible] ఎంచవచ్చును.

రెండవ నిదర్శనము [illegible]. హైదరాబాదు రాష్ట్రమునందు మాదిగలను [illegible] గలరు. వృత్తి సాంప్రదాయముగా [illegible] వీరు ఎంతోకాలము నుండి [illegible] మొదలగువాటి పత్రిములలో తమను జాంబ[illegible] వారి [illegible] చెప్పుకొని యున్నారు. మరియు అనేకము [illegible] అఖిలభారత నిమ్నజాతు ల సభలలో అధ్యక్షతను వహించిన శివశాస్త్రి [illegible]గారు ఒక యుపన్యాసమందు జెప్పినటుల [illegible] ఇటకను అచటి పరిసర ప్రదేశములయందును [illegible] లు జాంబవంతుని విగ్రహము ను పూజ[illegible] ఎలుగుబంటు యొక్క [illegible] కలదు.

శ్రీకృష్ణభగవానుడు పెండ్లియై [illegible] యి పుడు అస్పృశ్యులను [illegible] హరిజనులు రామసైనిక క్షత్రియులు [illegible] సికింద్రాబాదు (దక్కను) లో మొదట [illegible] మూర్తిగా నుండి చాలించుకొన్న పండిత [illegible] ఆధ్యక్షత్వమున జరిగిన బహిరంగ సభయందు [illegible] సములలో చెప్పబడెను. [illegible] ఆర్. యస్. [illegible] యం. ఏ. బారట్ లాగారును నేనును మరికొందరు [illegible] సించినాను.

హరిజనులు రామసైనిక క్షత్రియులనుట [illegible] తరము పైన నిదర్శనములనేకములు గలవు. శ్రీరాముడు [illegible] భగవానుని మాధిపత్యమున యుద్ధము చేసినవారి [illegible] వారే ఈనాటి నిమ్నజాతులని మొత్తముమీద నిస్సంశయముగా చెప్పవచ్చును. ఈవిషయము (వర్గసిద్ధాన్త యుక్తి దప్ప) వివర ముగా ౧౯౩౨ ఫిబ్రవరి మొదటి రెండవ తారీఖుల నాటి హైదరాబాదు బులెటిను పత్రికలో కనుగొనవగును.

సనాతనుల భావమును ఇప్పటికిని ఖండింపగల మరి యొక విషయము గలదు. వసిష్ఠగోత్రీకులను బ్రాహ్మ ణులు గలరు. హిందువుల పుణ్యక్షేత్రములలో ప్రసిద్ధమైన కృష్ణ మొదట లంబాడీదనుకొందును. ... శ్రీరామచంద్ర భగవానుని కులగురువు పురోహితుడు వసిష్ఠుడు పెండ్లి చేసికొన్న అరుంధతి యిప్పటి దస్యుశ్యులనబడు జాతికి సంబంధించినది. వారి సంతతి బ్రాహ్మణులు వసిష్ఠసంఘముల సంతతివారు, మరి వారేమో ఉన్నత వర్ణములగు బ్రాహ్మణులు. వారిని నిరుత్సాహము చేయు దేవాలయములోనికి రాక యితరములగు అన్ని దేవాలయములలోనికి రానిచ్చుచున్నారు. ఇంతకు యేమి తేలినది? ఒక లంబాడీదానిని అంటరాని స్త్రీగల జన్మించినవారేమో ఆలయములు, దేవాలయ ప్రవేశార్హులు; అరుంధతి యొక్క సమీపబంధువులన్నచో వేరుక తగలినారు. మద్రాసు విషయమును సూచింపవలసి యున్నది. హిందూ శాస్త్రమున కంగములగు కర్మలలో వర్ధమానరు అరుంధ (అంటరాని స్త్రీ) దర్శనము చేయుట యొకటి.

ఇంకొక్క విషయమును జెప్పి యీ వాదమును ముగించదలచుచున్నాను. ఇప్పు డార్యసమాజమువారు కొంత విగ్రహారాధనను ప్రతికూలురు. మరి నేడు దేవాలయ ప్రవేశ సమస్యలో జేరుటెట్లు? ఆ సంగతులు సామాన్యజనులు సన్నిధినారు. హిందువుల దేవాలయములు మహాపురుషులను పూజచేయు స్థలములని భావము. మహాత్ముల పూజ దేవపూజయందొక ముఖ్యభాగము. మరియు దేవాలయములు అస్పృశ్యులకు సంతోషము కలిగించును. అది దేవాలయ సంతోషము వలన ఆత్మకు యుత్సాహము కలుగును.

ఇట్లు,
విధేయుడను
వేంకట
... కృష్ణారావు.

నిజాము రాష్ట్ర కవులు

21-1-33

(శ్రీ శేషాద్రి రమణ కవులు)

ఆధునిక కవులలో ఘంటేరావు పంపోరినాథ కవి అగ్రగణ్యుడు. ఈయన రచించిన గ్రంథము లెన్నియో గలవు. ఈ మధ్యకాలమున కవివరుల యింటిలో గ్రంథములన్నియు ... తగులబడిపోయినవి. ... చెదలుపట్టిన రామ కథా కల్పలతయను ... శ్లోకములుగల సంస్కృత గ్రంథము. అధ్యాత్మ రామాయణము ఆంధ్ర పద్య గ్రంథము మాత్రము భాషాభిమానుల యదృష్టము వలన మిగిలి యున్నవి. అధ్యాత్మ రామాయణము పది సంవత్సరముల క్రిందట ... గ్రంథము సంపూర్ణముగా కొనితెమ్మని సమగ్రముగా వ్రాసికొనియున్నాడు. ఒక మిత్రునివలన నా గ్రంథమును చూచుకొనుటకు ... ప్రస్తుతకవి చరిత్రము అధ్యాత్మ రామాయణము వలన తెలిసికొని ... తెలుపుచున్నాను.

అధ్యాత్మ రామాయణము మనోహరముగా వ్రాయబడి సమగ్రముగ ... కవిత సరళ ధారా శుద్ధి కలది. కల్పనలు మనోహరములు. అధునికులలో శిష్టు కృష్ణమూర్తి శాస్త్రి, ... సార్వభౌమశాస్త్రి, గోపీనాథుని వెంకటకవి మున్నగు కవుల కవితకు ఈ కవిత దీటైనది. వాల్మీకి రామాయణము పురాణగ్రంథముగా నుండవచ్చు గ్రావ్యము గాదని అందుచే శ్లోకములతో చంపూ కావ్యము వ్రాసి గీర్వాణవాణి నలంకరించిన ఈ ఘంటేరావు పంపోరినాథుని శక్తి స్తోత్రముల ... తెలుగుబాసను సొంపుపెంపలరజేసి అధ్యాత్మ రామాయణంబున హృదయ రంజకముగ నలంకరించినాడు.

గ్రంథమునందు కవి తన్నుగూర్చి యీ క్రిందివిధముగా అధ్యాత్మ రామాయణమునందు జెప్పుకొనెను

క॥ మాజనకుని భాగధేయము
మాజనక ప్రయము ... ప్రభవక్ష
మాజనకుడు గోపాలుడు
మాజననిని వెంకటాంబ సుగిరిజతగన్

సీ॥ ... గోపాలునకు వెంకటాంబకును
... గోపాల్ ప్రశాశతుడ
పంపోరినాథుడ నేను ధన
... గురుల యనుగ్రహ ... ముల్లు॥

గ్రంథకర్త శ్రీరామచంద్ర ... కవనాలనవ్య రసంస్కృతాంధ్ర కవితా నాథ పంపన ... శ్రీరంగ ... అధ్యాత్మ రామాయణము

ఈ రామాయణ భాగము వ్రాయబడిన కవి నియోగి బ్రాహ్మణుడనియు సంస్కృతాంధ్ర కవియనియు శ్రీరామ భక్తుడనియు తండ్రి గోపాలరాయుడు తల్లి వెంకటరమణమ్మయనియు కౌండిన్యగోత్రుడనియు తెలియుచున్నది. ఇంతకంటె ఎంగేరావు పూర్వుల చరిత్రయు రామదేశికుల విద్యాగురువులయొక్కయు చరిత్రములను సుబాహింపలేను. కవి తన అధ్యాత్మ రామాయణ రచన కాలమును ఈ క్రిందివిధముగా గ్రంథాంతమున జెప్పుకొనినాడు

సీ॥ ఆలమూ ఘంటేరావు కులజాం డాపస్తంబ
సూత్రుండను కౌండిన్య గోత్రజాతుం
డైన గోపాలరాయామాత్యునకు దక్షి
యాంగ నామణి వెంకటాంబికకును
నందనుండైన పంపోరినాథుండధ్యాత్మ
రామాయణము సమగ్రంబు గాంగ
తెలుగున రచియించి కొలువు శ్రీరామున
కొసంగె షట్కాండదయు అర్పితమలయు
హస్తగణాశైల భూసంఖ్య సమరుశాలి
వాహనశక ప్రమోదూత వత్సరమున
ఆమటిదైశాఖ శుద్ధ పంచమిని సోమ
వారమున భానుడుర్ధ్వాహ్న వర్తిగాగ

ఈపద్యమువలన నీగ్రంథరాజము శాలివాహన శకము ౧౬౩౨ వ సంవత్సరమునందు వ్రాయబడెనని స్పష్టమగుచున్నది. ఇందు సంవత్సరము అక్షింకి వ్రాయబడినదనుట స్పష్టము. కవి ... గురుపరంపర వివరించుచు ... కవివంశజులు ... మిగిలియున్నారు ... గురుపరంపర విస్తరించు రామకథా కల్పలతా ... ప్రత్యేక వ్యాసము ... అధ్యాత్మ రామాయణము ... భాస్కర రామాయణము ... దీని ముద్రణము ... ఎంతయో ధనము ... కావలసియున్నది ... గ్రంథము ... మాత్రమే గలదు. అదియు జీర్ణమగుచున్నది. గ్రంథ స్వాములు ప్రతిలేఖనము వ్రాసికొనుట కనుమతింతురు. కాని ప్రతిమాత్రమెక్కడికి యీయరు. ఈ మహా గ్రంథమును బహిర్గతపరచ దలంచినవారు తొలుత ప్రతిలేఖనము వ్రాసికొనవలసి యున్నది. విద్యా ప్రియులు భాషాభిమానులునగు ఆంధ్ర మహాశయులీ గ్రంథ ప్రచురణమున కభిముఖులు కాంక్షితులు.

H. E. H. The Nizam's State Railway

మ॥ ఘ॥ వ॥ నిజాము సంస్థానము వారి రైల్వే

నోటీసు

౧౯౩౨ వ సంవత్సరమందు రంజాను సెలవులకును, ౧౯౩౩ జనవరి ౨౮ వ తేది మొదలుకొని ౩౧ వ తేది వరకు హైదరాబాదు వద్ద జరుపబడబోవు తోటపైరులయొక్కయు కుక్కుట జాతులయొక్కయు ప్రదర్శనము కొరకును, తక్కువ ఖరీదు టిక్కెట్లు.

౧౯౩౩ జనవరి శనివారము ౨౧ వ తేది మొదలుకొని మంగళవారము ౩౧ వ తేది వరకు, రెండురోజులను కలిపి, ఈ రైలుమార్గమందు అయాస్థానముల బుకింగులలో రంజానుకును తోటపైరులయొక్కయు కుక్కుట జాతులయొక్కయు ప్రదర్శనమునకును మొదటి రెండవ మూడవ తరగతుల తగ్గింపు రేటున్న టిక్కెట్లు, క్రింద తెల్పిన తగ్గింపు ధరలకు యీయబడును.—

మొదటి రెండవ తరగతులు	ఎక్కువను ౧౦౦ మైళ్లకుపైబడిన యెంత దూరమునకైనను	ఒక ప్రయాణమునకగు ఖర్చుకు పైగా అందు మూడవవంతు ఖర్చు
అన్నిబండ్లలోను మూడవ తరగతి	డిటో	ఒక ప్రయాణమునకగు ఖర్చుకు పైగా అందు నాల్గవ వంతుకర్చు
మొదటి రెండవమూడవ తరగతులు	ఎక్కువను ౧౦౦ మైళ్లకు తక్కువ దూరమునకు	రానుపోను అగు ఖర్చులకు సరియున్నచో ౧౦౦ మైళ్లకువలె పైజెప్పిన తక్కువరేట్లు చెల్లించవలెను

౧౦౦ మైళ్లకు తక్కువ రేట్లు యీ క్రిందివిధముగ నుండును.—

మొదటి తరగతి రూ ౧౬—౧౩—౦ అన్ని బండ్లలోను మూడవ తరగతి రు ౨—౩—౦
రెండవ ,, ౮—౭—౦

౧౨ యేండ్ల వయసుగల పిల్లలకు పైజెప్పిన రేట్లలో సగమునకు టిక్కెట్లు యివ్వబడును. ఈ టిక్కెట్లను కొన్న తరువాత ౧౯౩౩ ఫిబ్రవరి ౬ వ తేది అర్ధరాత్రిలోపల తిరిగివచ్చు ప్రయాణమును ముగింపవలెను.

రంజాను సెలవులకైన తగ్గింపులనుగూర్చిన యితరషరతులకు ౧౯౩౨ సంవత్సరపు ౧౬౭ వ నంబరుగల హైదు అండు యస్ యమ్ రైల్వే టైముటేబిలు యొక్క ౨౭ వ పుటలో ౧౯ వ ప్యారాను చూడవలెను.

హైదరాబాదువద్ద జరుగు తోటపైరులయొక్కయు, కుక్కుట జాతులయొక్కయు ప్రదర్శనమునందు ప్రదర్శింపవలసిన వస్తువులపై వెలుపలి ప్రయాణమునకు పూర్తియంకపు రేట్లు వసూలు చేయబడును. అమ్ముడుపోని వానిని మాత్రము తిరిగి తీసికొనిపోవుటకు చార్జియుండదు. ౧౯౩౩ జనవరి ౨౦ వ తేది మొదలుకొని ఫిబ్రవరి ౧౧ తేదివరకు రెండురోజులుకలిపి ఈ అనుకూలము లుండును.

చీఫ్ కమర్షియలు మేనేజరు గారి ఆఫీసు,
సికింద్రాబాదు (దక్కను) జనవరి ౯, ౧౯౩౩

ఆజ్ఞచేత,
ఓ బి క్రువరు
డిప్టీ కమర్షియల్ మేనేజర్

మీరటు కుట్ర కేసు తీర్పు

తీవ్రశిక్షలు

ఇప్పటికి ౪౬ నెలల క్రిందట పోలీసు డిప్యూటి యిన్స్పెక్టరు జనరలు హార్టనుగారు చెప్పగా ఇండియాలో వివిధ భాగములయందు ౩౨ మంది అరెస్టు చేయబడిరి. వీరు జార్జి చక్రవర్తిగారికి యిండియాలో నుండు అధికారమును తొలగించుటకు యత్నించిరను నేరముక్రింద మేజిస్ట్రేటగు మిల్నరు వైటుగారిచే విచారింపబడిరి. ఈ విచారణ పదినెలలు జరిగెను. ఈవిచారణపై ధర్మవీరసింగు అను నొకరుతప్ప మిగిలినవారందరు సెషన్సుకు పంపబడిరి. ౧౯౩౦ జనవరిలో కేసు అడిషనలు సెషన్సు జడ్జియగు యాద్కుగారి విచారణకు వచ్చెను. అప్పటినుండియు యింతవరకు విచారణ జరిగెను.

ఇప్పుడు చెప్పబడిన తీర్పులో ఒ[illegible] యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షయు, ౫ [illegible]కి ౧౨ యేండ్ల ద్వీపాంతరవాసము, ౬ మందికి నాల్గు సంవత్సరముల కఠినశిక్ష, ౪ గురికి ౩ సంవత్సరముల కఠినశిక్ష విధింపబడెను. మరిముగ్గురు విడుదల చేయబడిరి. కేసు విచారణ జరుగుచుండగా ఒకరు చనిపోయిరి.

ఇట్టి కేసు యింతకుముందెప్పుడు యిండియాలో విచారణ చేయబడలేదు. ఈ కేసుకుగాను ప్రభుత్వమువారికి ౧౬ లక్షల రూపాయలు ఖర్చయ్యెను. శిక్ష విధింపబడినవా[illegible]వ తరగతి ఖైదీలుగా జేర్చుకొనబడ[illegible] నిర్బంధితులకు వలె వీరికిని ఖైదీ వేషమి[illegible]బడినది.

ఈతీర్పును గురించి ప్రతి పత్రికయు విమర్శనలను వ్రాయుచున్నది. «బొంబాయి క్రానికల్' పత్రిక విమర్శించుచు «మీరటు కుట్ర కేసునందు శిక్షల తీవ్రత ప్రజా సామాన్యమునందు అత్యధికమైన అసంతృప్తిని కలిగించును. శిక్షలు కొద్దిగా యుండునని ప్రజలు భావించుచుండిరి. కేసు అపీలు చేయబడునని తలచెదము.” అని వ్రాసెను. «ఫ్రీ ప్రెస్సు జర్నలు' పత్రిక విమర్శించుచు «శిక్షలు న్యాయసమ్మతములైనను చాల తీవ్రముగా నున్నవనుటకు సందియములేదు. ముద్దాయిల మీద ఆరోపింపబడిన నేరములకు మితిమీరిన శిక్షలు విధింపబడినవి. కుట్ర యుండినను గూడ దానియుద్దేశములు కార్యరూపము దాల్చలేదు.” అని వ్యాఖ్యానము చేసెను.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

అరెస్టులు, శిక్షలు, విడుదలలు

ఈమధ్య మరల కాంగ్రెసువారి అరెస్టులు ఎక్కువగుచున్నవి. అన్నిచోట్లను డిక్టేటరుల దినోత్సవములు జరిగినవి. ఆసందర్భమున అరెస్టులు ఎక్కువగానున్నవి. మహాకోసలముయొక్కయు మధ్యరాష్ట్ర హిందూస్థానముయొక్కయు ౧౮ జిల్లాల డిక్టేటరులు జబల్పూరునందు తిలకభూమిలో సభచేసి కొత్వాలివైపు ఊరేగింపుజరుపుచుండగా అరెస్టుచేయబడిరి. కాని వారిలో జబల్పూరు డిక్టేటరుతప్ప తక్కినవారందరు ౧౮ మందిలో ౧౭ మంది ఆసాయంకాలమే విడుదలచేయబడిరి. అరెస్టులు జనవరి ౧౫ వ తేది ఉదయము జరిగెను.

ఆంధ్రరాష్ట్రపు డిక్టేటరులుకూడ యిట్లే గుంటూరులో సభజరిపి అందు అధ్యక్షుడిచ్చిన యుపన్యాసమును సభవారు ఆమోదించి తీర్మానములను ముద్రించియున్న పత్రములను కనులకు పంచుచు వీధిలో ఊరేగుచుండగా అరెస్టుచేయబడిరి అట్టి ౨౧ మందిలో ౧౭ మంది పురుషులు వీరికి ఒక్కొక్కరికి ౨ యేండ్లకఠినఖైదున్ను ౨౦౦ రూపాయల జరిమానాయున్ను విధింపబడెను. ఒక స్త్రీకి ౨౦౦౦ రూపాయల జరిమానాయు ఇద్దరు స్త్రీలకు ౨౦౦౦ రూపాయల జరిమానాయు ఒక సంవత్సరపు విశిక్షఖైదున్ను విధింపబడెను. అప్పుడే గుంటూరు సబ్డివిజనలు మేజిస్ట్రేటు భయపడి గుంటూరుపురములోపల జనవరి ౧౫ వ తేదిమొదలు ఒక [illegible]వరకు సభలను ఊరేగింపులను జరుపకూడదని [illegible]జ్ఞాపించినాడు.

గద్వాల మహారాణీ శ్రీ శ్రీ ఆదిలక్ష్మీ దేవమ్మగారి యౌదార్యము

ఈ నెల ౭ తేది ఆగాంగ్ర[illegible] శ్రీవైష్ణవ సిద్ధాంతవర్ధన సభా కార్యదర్శిగారు మరియు భారతీ సభా [illegible]ధ్యక్షులును నైజాము శతావధాని ప్రధాన పండితులును శ్రీమాన్ విద్వాన్ వే॥ శ్రీ॥ పెం॥ వరదాచార్యులుగారు గద్వాల సంస్థానమునకేగి శ్రీ శ్రీ మహారాణీగారిని సందర్శించిరి. శ్రీవారు శ్రీ ఆచార్యులగారిని [illegible] బహుమానముగా [illegible] యొసంగిరి. శ్రీ వరదాచార్యులగారిచే సంస్థాన ప్రధాన విద్వాంసులగు శ్రీమాన్ [illegible] వేంకటాచార్యులుగారి యధ్యక్షతక్రింద సభ [illegible] ప్రతిమ వ్యాకరణిక భాష అను విషయముపై [illegible] నుపన్యసింపజేసిరి. శ్రీ వరదాచార్యులుగారు [illegible]గంభీర ధ్వనితో సంస్కృత భాషలో [illegible] పండిత హృద్యముగను నత్యంత మనోహరముగను [illegible]. ఉపన్యాసానంతరము గద్వాల సంస్థాన [illegible], శ్రీశ్రీ ఆదిలక్ష్మమ్మ దేవిగారు శ్రీ వరదాచార్య కృత [illegible] గ్రంథముల [illegible] కొరకు మొదట్లో [illegible] విరచితములగు [illegible] కొన్ని గ్రంథములు [illegible] శ్రీ [illegible] ధర్మ[illegible] చలమువరకు మిగుల సాయము జేయుదురు [illegible] నిచ్చిరి. పండిత సత్కారము [illegible] గల్గి సత్కార్య చరణ ప్రసక్తి [illegible] నగు శ్రీశ్రీ మహారాణి ఆదిలక్ష్మిదేవిగారి [illegible] వారి జల్లులకు నాగు శ్రీరాజా [illegible] బహద్దరు గారికిని భావి ప్రభువతంసులకును భద్రాచల నివాసుడగు శ్రీరామచంద్రమూర్తి నిరంతరాయురారోగ్య సౌభాగ్య [illegible] ప్రాప్తిం ప్రసాదించుగాక యని [illegible] స్వదేశ [illegible] శ్రావ్యముగా [illegible] యనితాముల పరిపాలనము [illegible] ము యౌదార్య చరిత్రను వివరము చేయుచున్నది.

జనజన విధేయులు

౧. పండిత కేశవశాస్త్రి

౨. అనూరి బుచ్చా చెల్లపిళ్ల అయ్యంగారు

పట్నం హైదరాబాదు.

కొడుమూరు

ప్రజాహితసమితి ప్రచారము

(ఒకవిలేఖరి)

కొడుమూరు ప్రజాహితసమితి కార్యదర్శులగు వేంకటరామారావుగారును వేంకటేశ్వరరావుగారును యీ సంవత్సర మార్గశిర మాసమునందు వరదిర తునికిపాడు [illegible] మొదలగు గ్రామములకేగి ప్రజలకు రాజకీయ విద్య, ప్రభుభక్తి మొదలగు విషయములను గూర్చి తెలిపిరి. ప్రజాహిత సభ్యులు [illegible] దేశీయుల యభివృద్ధి చేయుచున్న [illegible] యున్నది. వీరిక్కడనే [illegible] దేశీయుల యందభివృద్ధి కలుగును. విశ్వాసము గలదు

గోలకొండ పత్రిక

[illegible] నావం ౨౫ [illegible] ౧౨

శనివారము

వెట్టిచాకిరి;
వరంగల్లు తాలూక్దారు

మా ౯౬ వ సంచికలో మేము వెట్టిచాకిరి విషయమునుగూర్చి వరంగల్లు తాలూక్దారుగారు గావించిన్న యాజ్ఞను ప్రకటించియున్నాము. మన రాష్ట్రమందు గ్రామములలో సర్కారు అధికారులు ఏలాటి ప్రతిఫలము నీయకయే వెట్టివారిచే చాకిరి చేయించుకొను దురాచారము యిప్పటికిని నిల్చియున్నదని వరంగల్లు అవ్వలు తాలూక్దారుగారి యిప్పటి యాజ్ఞవలననే విశదమగుచున్నది. లేనిచో ప్రతిఫలము నీయక ఏసర్కారు అధికారియును వెట్టిచాకిరి చేయించుకొనగూడదను ఆజ్ఞ పుట్టుటకే యవకాశముండదు.

గ్రామములలో అప్పుడప్పుడు దౌరా చేయుచుండు యధికారులు వెట్టివారికి [illegible] ఇప్పించుటయుండ, పటేల్పట్వారీలు పొందతగినట్లు కూడ నేప్రతిఫలమునీయకయే వెట్టివారిచే చేయించుకొనుట చాలాకాలమునుండి జరుగుచున్న దురాచారము. ఈ విషయమును గురించి మేమెన్ని పర్యాయములో వ్రాసియున్నాము. మహోన్నతవహించిన నిజాము ప్రభువర్యులుకూడ ప్రతిఫలమునీయక వెట్టిచాకిరి చేయించుకొనకూడదని స్పష్టముగా ఆజ్ఞాపించి యెన్నియో కాలమైనది. అయినను వెట్టిచాకిరి ప్రతిఫలమివ్వకయే చేయించుకొను దురాచారము కొనసాగుచున్నది. దీనికి కారణమొకటే యైయుండవలెను. సర్కారు అధికారుల హృదయములను వెట్టిచాకిరి చేయువారి బాధలు కరిగింపకున్నవి. ప్రభువర్యులయాజ్ఞ అక్షరశః పాలించుటే తీవ్ర కార్యరూపము దాల్చకున్నది. ప్రతియున్నత సర్కారు ఉద్యోగికూడ ప్రభువర్యుల యాజ్ఞను గట్టి పట్టుదలతో అమలుపరచిననేగాని, వట్టి యాజ్ఞవలన ప్రయోజనముండదు.

ఈసందర్భమున వరంగల్లు అవ్వలుతాలూక్దారుగారు తమ యధికారముగల ప్రదేశమంతటికిని వర్తించునట్లు ప్రకటించిన యాజ్ఞ యెంతయు కొనియాడదగియున్నది. ఇట్లు యితర ప్రదేశముల తాలూక్దారులును ప్రతిఫలమీయక వెట్టిచాకిరి పనులు చేయించుటకు వీలులేదని స్పష్టముగా యాజ్ఞలనీయవలెను. అప్పటికి మహోన్నత వహించిన ప్రభువుగారి దయాబుద్ధి సర్కారు అధికారుల హృదయములందుకూడ ఆవేశించినదగును.

ఇంతమాత్రముచాలదు. ఇప్పుడు వెట్టిచాకిరి పనులు చేయువారు చదువులేక మూఢులైయున్నారు. వారిని అధికారులు కష్టపెట్టుచున్నను వారు ఉన్నతోద్యోగులతో తమ కష్టములను నివేదించుకొనుటకుగూడ చేతగాక భయపడి పశువులవలె పనిచేయుచున్నారు. అహా! యిదియెంత సంతాపకరము! వెట్టిచాకిరి చేయువారు సర్కారువారికి శాశ్వతసహాయముగా నుండవలయును. వారిస్థితి మొదట బాగుపడవలసియున్నది. ఇందుకు వారిస్థితి బాగుపడుట కొంతకాలముపట్టుట నేమముపై ప్రకటించుట యొక్కటియే ప్రయోజనకారిగ నుండజాలదు. వెట్టిచాకిరి చేయువారికి తమచేత అధికారులు ప్రతిఫలమీయక పనిచేయించుకొనినప్పుడు ఉన్నతోద్యోగులతో మొరపెట్టి నష్టపరిహారమును సాధింపవలసియున్నది. అజ్ఞానస్థితియందున్నవారు ఇందుకు సాహసింపగలరాయని సందేహముకలుగుచున్నది.

కాబట్టి వీరివిషయమై విద్యావంతులగువారు శ్రద్ధవహించుట ధర్మము. ఇది మనసునందుంచుకొనియే నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్రసంఘకార్యదర్శులు విద్యావంతులగు వరంగల్లుజిల్లా ప్రజలకు "ఆ జిల్లాయందునుగల వెట్టివారి కీవిషయమును తెలిపి [illegible] కష్టనివారణకై ప్రయత్నించుటకై కోరుచున్నాము" అనివిన్నపముచేయుచున్నారు.

ప్రజాహితసమితి మొదలగు ప్రజాహితోద్యమములను నిర్వర్తించు సంఘములుకూడ విద్యావంతులగు తమప్రచారకులను గ్రామములకు పంపి వెట్టిచాకిరి విషయమున సర్కారువారు గావించిన యాజ్ఞను స్పష్టముగా అందరికిని తెలియునట్లు ప్రచారముచేయవలెను. వెట్టిచాకిరిచేయువారికి సర్కారువారు తోడ్పడుదురను ధైర్యమును వారిలో కల్గించవలెను. ఆధైర్యము కల్గినంతవరకు, ఏ అధికారిగాని ప్రతిఫలమునీయక వెట్టిచాకిరి చేయించుకొనినప్పుడు వెంటనే ప్రచారకులు ఆ విషయమును సర్కారు ఉన్నతోద్యోగులకు వ్రాసి తెల్పి నష్టపరిహారము లభించునంతవరకు సర్వవిధముల ప్రయత్నింపవలయును.

సర్కారువారుకూడ ఇట్టి ప్రచారకులను తోడ్పాటు [illegible] విధమున యనుమానించక వెట్టిచాకిరి మొదలైనవానిపై ఒకస్థలముచే వ్రాయించి స్వల్పమైన కాలయమున వారుచేయునివేదనలను ఉదారబుద్ధితో దూరముగా ఆలకించి న్యాయమును విచారించి [illegible] జరుపుటయందు వెనుదీయక వెట్టిచాకిరివారిస్థితిని బాగుపరచుటకు కార్యరూపమున తోడ్పడెదరని నమ్ముచున్నాము. ఉన్నతోద్యోగులు కరుణాపూరితులగు ఆజ్ఞలు కార్యములగునో త్వరలో వెట్టిచాకిరివారి బాధలు నశింపగలవు. లేనిచో ఆజ్ఞలొకవిధమున నుండుటయు క్రియవేరువిధమున నుండుటయును వైపరీత్యమేర్పడును. ఇట్లు గాకుండుగాక!

నిజాంరాష్ట్రము ప్రజా ప్రబోధము

ఒక రాష్ట్రమందు ప్రజల శ్రేయోభివృద్ధులు సర్కారువారి కార్యములపై మాత్రమే గాక ప్రజాహిత బుద్ధితో సేవచేయు గొప్ప పురుషుల యొక్కయు సంఘముల యొక్కయు ఉద్యమములపై కూడ విశేషముగా నాధారపడి యుండును. అనేక సందర్భములలో ప్రజలు స్వప్రయత్నముతో స్థాపించిన సంఘములయొక్క ఉద్యమములవలన సర్కారివారి శాసనముల వలన నమకూరని యభివృద్ధి కల్గుటకు చాలవరకు యభివృద్ధినిపొందగల్గుదుము. ఇట్టి పరోపకారబుద్ధితో సేవజేయు పురుషులుకూడ అనేక విషయములందు సర్కారువారినిపోలియుండగలుగుదురు. ఇట్టి మహోపకారులయొక్కయు సంఘములయొక్కయు ప్రజాహితోద్యమములకు సర్కారువారు చేయూత నొసగుటవలన ప్రజాభివృద్ధి విషయమున అధికముగా సాఫల్యము లభించును. ఐకమత్యము బలముకదా!

ఇటీవలనే రాష్ట్రమున ప్రజాహిత సమితి (కొండ్రికొండ) యను నొక ప్రజాహిత సంఘము నెలకొల్పబడినదు. ఈ సంఘ కార్యదర్శులగు వేంకటరామారావుగారును, వేంకటేశ్వరరావు గారును యీ సంవత్సర మార్గశిరమాసమందు, మధిర, తునికిపాడు, యెర్రుపాలెము, మధుపల్లె, ఖమ్మము మొదలగు గ్రామములలో సంచరించి అచటి ప్రజలకు రాజనీతి, విద్య, ప్రభుభక్తి మొదలగు విషయములను గూర్చి బోధచేసిరి. ఈవార్త స్థలాంతరమున ప్రకటింపబడియున్నది. మన రాష్ట్రమున ఇట్టి ప్రచారము ఆవశ్యకమని వేరుగా చెప్పనక్కరలేదు. బ్రిటిషు యిండియాలో ఇటువంటి సంఘములు పూర్వకాలమునుండి నిరంతరము ప్రజల యభివృద్ధికై కృషిచేయుచున్నవి. ప్రజా సామాన్యమునకు ప్రపంచస్థితిగతులను తమ సంఘమందుండు గుణదోషములను సులభముగా తెలియుటకును ప్రజా సామాన్యమును సాంఘిక దోషములను నిర్మూలించుటకై యుత్సాహపరచుటకును యిట్టి ప్రచారములు ఎంతో తోడ్పడును.

నిజాం రాష్ట్రమునందు చదువుగలవారు మిక్కిలి తక్కువగా నున్నారు. స్త్రీలయందు ఆచారము విపరీతముగా నున్నది. గ్రామములలో అంటరానివారుగా నెంచబడువారి కష్టములు సహింపరానివైయున్నవి. ఇటువంటి వైపరీత్యములన్నియు తొలగుటకు ప్రజలలో ప్రబోధ మెక్కువగా గావలసియున్నది. ప్రజాసామాన్యమునందు ప్రబోధము కల్గిననేగాని పైజెప్పిన సాంఘికదోషములు తొలగుట దుర్లభము. ఈవిషయము నెఱింగియే నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్రసంఘమువారు ఆయా [illegible] సంపాదించిన గ్రంథములను కొన్ని స్థలములచే వ్రాయించి స్వల్పమైన వెలకు ఆంధ్రులకు పంచిపెట్టుటకు నిశ్చయించియున్నారు. వారికి ఆంధ్రులు తోడ్పడుటవిధి. ఆంధ్రులయభివృద్ధికి సంబంధించిన విషయములను విమర్శించుటకు కేంద్రసంఘమువారొక మహాసభను ఏర్పరచుటకు యత్నింపగా ఆ ప్రయత్నము సాగదాయెను. ఇట్టి యభ్యంతర మెంతయు విచారకరము.

ప్రజాహితసమితివారు చేయుచున్న ప్రచారముకూడ ఉత్సాహకరముగానున్నది. వీరికిని తీవ్రముగా పాటుపడవలసి యవసరమున్నది. వీరియుద్యమములకు సర్కారువారు ఏలాటి యాటంకములను కలిగింపరనియు, వీరిప్రయత్నములచే నిజాంరాష్ట్రమందు జ్ఞానమువ్యాపించి ప్రజా శ్రేయస్సును అభివృద్ధి చెయగలదనియు నమ్ముచున్నాము.

మధిర పోలీసు అమీను చర్యలు

మధిర తాలూకాకు సబ్ ఇన్స్పెక్టరుగా వచ్చినట్టి గాజియొద్దీను అమీనుగారి న్యాయవిరుద్ధ చర్యలగురించి మాకొక పెద్దవిజ్ఞాపన జాబువచ్చినది. దానిని ప్రకటించు నాలకుండినను నిట్టి విషయములలో చాల శ్రద్ధవహించు పోలీసుశాఖ ప్రధానాధికారి [illegible] గారికిని దానిని తర్జుమాచేసిపంపినాము. తగుచర్య తీసికొందురు వారు మాకు తెలిపినప్రకటించగలము.

పత్రికవారి ప్రజల నివేదనము

శ్రీ కేశవ గ్రంథాలయము

పంచమ వార్షిక నివేదిక

[illegible]

హాజరువున్నారు నవ్యసంఘములు, కార్యదీక్ష వహించినయు [illegible] కల్యాణ మూర్తి [illegible]

ఇట్లు
నందిగామ. దత్తాత్రేయరావు
కార్యదర్శి.

శ్రీశివరామదీక్షిత అపరంజనపీఠం

బేగంపేట

[illegible]

ఇట్లు
శివశ్యామసుందరి

[illegible] దేవపురము

[illegible]

ముకునూరు

[illegible] గోదావరియందు కలయును [illegible] ప్రాంతములకు [illegible] నుద్దేశించియున్నారు

పాఠశాల

[illegible] ముఖ్యముగా [illegible]

శ్రీ భగవద్గీత [illegible] వ్యాఖ్యానములు

[illegible] శ్రీ భగవద్గీత [illegible] వ్యాఖ్యానములుగల [illegible] తెలియజేయ ప్రార్థన.

[illegible]

జనగాం

[illegible]

గ్రంథాలయము

[illegible]

ఇంటి మందులు

డాక్టర్ యస్ శేషగిరిరావు

(యల్. ఎ. యం.)

పాలు

[illegible]

పెరుగు

[illegible]

చల్ల

[illegible]

వెన్న

[illegible]

నెయ్యి

[illegible]

(సశేషము)

బెంగుళూరు సివిలు మిలిటరీ స్టేషను

మైసూరు సంస్థానమువారికి మరలనివ్వబడు

బెంగుళూరులో నొక పత్రిక ప్రకటించుట

బెంగుళూరు, జనవరి ...

[illegible]

కమిటీ నియామకము

మహాత్ముని నిరాకరణ

గాంధిమహాత్ముని ప్రకటన

[illegible]

[illegible]

బెంగుళూరులో విచిత్ర దృశ్యము

ఆమెరికా దేశస్థురాలు పీనులు విప్పుట

కళాశాల విద్యార్థి లక్ష్మీ మూర్ఛరించుట

[illegible]

బిల్లులకు గవర్నరు జనరలు అనుమతి నియ్యడను వార్త

నిరాధారము

దొరతనమువారు వేరొక గుర్చి కమిటీ నియమింపరు

ఢిల్లీ, జనవరి ...

[illegible]

(ఫ్రీ ప్రెస్)

నోటీసు

[illegible] (Sironcha) [illegible] 21-9-1933 [illegible] (Mancherial) [illegible]

Sironcha, Date J my 1933

C. Seetarama Naidu, Agent & Naib, Sironcha Estate

హరిజనోద్ధరణోద్యమము

గాంధిమహాత్మునితో సంభాషణలు

సుబ్బరాయనుగారిబిల్లుకు రాజప్రతినిధిగా రనుమతినిచ్చునంతవరకు వదలనని హిందువిలేఖరితో దెల్పుట

హిందూపత్రికయొక్క విలేఖరి జనవరి ౧౮ వ తేదిన మహాత్ముని సందర్శించెను. గవర్నరుజనరలు వెంటనే సుబ్బరాయనుగారిబిల్లుకు అనుమతి నియ్యక అలస్యము జేసినచో మీరేమిచేసెదరని విలేఖరి మహాత్ముని అడిగెను.

„నేను యిండియా దొరతనమువారి నిర్ణయముకొరకెదురుచూచుచున్నాను. దేవాలయప్రవేశమునకు ప్రజలు సమ్మతించెదరో లేదో తెలుసుకొనుటకుగాను దేశమందంతటను సంచారముచేయుటకు దొరతనమువారు ఒకసంఘమును యేర్పరచెదరను సూచనను గూర్చి నా అభిప్రాయమును చెప్పుటకు నిశ్చయించితిని

ఈబిల్లులకు దొరతనమువారనుమతినివ్వనియెడల న్యాయశాస్త్రము ననుసరించి యింగ్లాండులో అనుకూల ప్రతికూలములను న్యాయవాదులు బాగుగా విమర్శించి తమయభిప్రాయమును తెలుపవలెను. దొరతనమువారనుమతినియ్యనిచో అంతటితో నేను మిన్నకుండను. ప్రధానమంత్రి చేసిన పరిష్కారమును మార్చుటకెట్లు పనిచేసితినో అట్లే యిండియా దొరతనమువారి నిర్ణయమునుగూడ మార్పించుటకు గట్టి ప్రయత్నము చేసెదను. అవసరమైనచో నా జీవితముతో దీనిని అనుభవించెదను. ఇది హరిజనులకు మిక్కిలి అన్యాయమని నమ్ముచున్నాను. కాన దీనిని తొలగించుటకు నాజీవితమునుగూడ నర్పించెదను. ఇదివరకే అస్పృశ్యతవలన చాలహాని కలిగినది.” అని మహాత్ముడు ప్రత్యుత్తరమిచ్చెను.

బిల్లులకనుమతినిచ్చినచో ప్రజలలో కలహము రేగునను భయమునకవకాశములేదనుట

„మీరు బిల్లులకనుమతినిచ్చినచో దేశమందు మతసంబంధమగు ప్రజాకలహము కలుగును గాన మీరనుమతినియ్యగూడదు” అని అహమ్మదాబాదు మిల్లుయజమానులసంఘమునకు అధ్యక్షుడగు సేటు మంగళదాసు గిరిధరదాసు రాజప్రతినిధికి తంతివార్తనంపియుండెను. ఈవార్తనకలును మహాత్మునికిచూపగా వారిట్లుచెప్పిరి

సేటు మంగళదాసుగారిట్టి తంతివార్తను పంపుట మిక్కిలి ఆశ్చర్యముగానున్నది. బిల్లులకనుమతినిచ్చినచో దేశమునందు ప్రజాకలహము కలుగుననుటకెట్టి యాధారములేదు. ఇది కేవల మసంభవమని నేను దృఢముగా చెప్పగలను. ఈ విషయమును నేనిదివరకే నావిజ్ఞప్తిలో పూర్వాచారులకు తెలిపియున్నాను. కలహముజరుగుటకు రెండుపక్షములుండవలెను. సంస్కర్తలభావములను నేను తెలుసుకొనగలిగినంత బాగుగా మరెవరును తెలుసుకొనగలిగియుండరు. సనాతనులమని చెప్పుకొనుచున్నవారు కలహమునకు కాలుదువ్వినను గూడ సంస్కర్తలు వారితో పోరాడుటకెన్నడు సమ్మతింపరు

చట్టములను చర్చించుటకుమాత్రమే యిపుడు రాజప్రతినిధిగారి యనుమతి కోరబడినది. ఈబిల్లులు శాసనసభలలో వాదోపవాదింపబడినను గూడ ప్రజాకలహము కలుగుటకెట్టి కారణము కనబడదు

సంస్కర్తలప్రయత్నము లన్నియు విఫలమైనపిమ్మట ప్రజాకలహము కలుగవచ్చును. అప్పుడు హరిజనులకు పూర్తిగా అశాంతి యేర్పడునుగాన వారు సత్యాగ్రహమువలన తమహక్కులకొరకు సవర్ణులతో పోరాడుటకు సంసిద్ధులుగావచ్చును. సంస్కర్తలు హరిజనులతో కలిసియుండవలెను. అప్పుడుగూడ కలహముకలుగుట కవకాశము లేదు

ఈబిల్లులను హిందువులలో అత్యధికసంఖ్యాకులామోదించినపిదప శాసనసభలలో నవి ఆమోదింపబడవు. గావున పారఖుగారు రాజప్రతినిధిగారికి పంపిన తంతివార్తవలన నెవరును భయపడనవసరము లేదని దలచెదను ” అని మహాత్ముడు నుడివెను

నరసాపురములో అస్పృశ్యతానిర్మూలన ప్రచారకులను కొందరిని పోలీసువారు అరెస్టుచేసి వారిపై నేరము మోపినారు. శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారీ విషయమును గాంధిమహాత్మునికి తంతిమూలమున దెల్పెను. „ అస్పృశ్యతానిర్మూలనమునకు ప్రచారముచేయుచున్నవారిని పోలీసువారు అరెస్టు చేయుట అన్యాయముగాన యీకేసులో వాదింపవలెను” అని మహాత్ముడు జనవరి ౨౭ వ తేదివాడు నాగేశ్వరరావుగారికి తంతిమూలమున దెల్పెను.

మహాఘనత వహించిన అబుకారిముల్కి సర్కారు ఆలి

యిష్తెహార్

దీనివల్ల తెలియచేయుట యేమనగా హ... ను అబుకారి జిల్లా వ సికింద్రాబాదు వ... మెదకు అత్రాపుబల్దా వ మహబూబునగర్ ... లూకా భోనగీరు వ పట్ల బీపేట రాజ... వ మాల్ తుమ్మెద తాలూకా కామా... యెల్లారెడ్డి జిల్లా నిజామాబాదులో మద్రాస... ము జారీఅయ్యివున్నదికావున యేవ్వ... జాముఅయితే మదురాసుపిస్తముపైన అ... వొకవేళ అప్పూరులలో నంబర్లువేయకుండ ... టాయి విషయమయ్యి యెవరైన మొగబరి... ట్టుఅయితే మొగుబరుకు జరితాన క... ముహీనా (౧౦౦) రూపాయలవరకు య... వలె యివ్వబడును

ఆమొగుబరు దరఖాస్తు మొగుబరిలో ... పేరు మరిన్ని గుంటిపేరు లేక సర్వినెం... టన్నాజరిమాన మొహతమీముజలాకు ... కనూ జామతుకు పంపవలెను సదరు ... లో యెన్నిరోజులనుంచి గిస్తువున్నది ... ముఅయ్యివుంటె యెన్నిదినములు అయినది ... హాతుచేయవలశినది మొగుబరుచేసేవాని ... రహస్యముగా వుంచబడును. యెవ్వరికిని తెలి... చేయబడదు

మదరుగారునాజము
అబుకారి

“వశీకరలేహ్యమా ?”

వారకాంతలకైన లొంగదీయును.

అరగంటలో వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడుగునన్న బలమొసంగును. రక్తమును శుభ్రపరచును. పుష్టి కధిక ఉల్లాసమును కలిగించును. సుఖజాడ్యములు చేరనీయక ఆటంకపరచును. మహారణ్యములలో నివసించు యోగీశ్వరులచే హింపబడిన చిన్నచిటికే హిమాలయ పర్వతవనమూలికలు, అంబరు, శిలాజిత్తు, కస్తూరి, బంగారం మొదలయిన అనేకవులచే సిద్ధపరిచితిమి. రసవిషగంధకాదులు చేరియుండలేదు. ప్రాణమునకు రక్తమే ఆధారము. అది చెడిన అనేకరోగములావిచ్చును స్త్రీపురుషులువాడి, దీనిలోనున్న మహాప్రభావమును అనుభవింతురుగాక. ఎక్కువగా వర్ణించుట అనవసరము. ముఖేవన్న వారడబ్బు వాపసుచేతుము, క్యాట్లాగు ఇనాం. ౩౦ రోజులకు తు ౫౦ లు డబ్బి రు ౩ లు: పథ్యములేదు. బ్బిలకైన పోస్టేజి ఉచితము. మెగరోగములకు జన్మనటయ్యాబులు, ౩౦ రూ ౨-౦-౦ వనాటిరోగులకైన ...

డాక్టరు ఏ. ఎస్. మూర్తి అండుకో, చికాకోల్, (గంజాంజిల్లా)

దిగంబర యోగి మహాత్మునిచే కనిపెట్టబనరది !!!

భారతీయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహావ ములచే యెవరి కోరికలు కొనసాగవు సందేహమున్నవారికి యీసమయము దాటిపోయినవెనక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు శాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన పారిపోవును గొడ్డురాండ్రకు సంతానము. బీదలకు ధనము, నిరుద్యోగులకు సదుద్యోగ విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూ ర్చుటకు సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును వేలకొలది యోగ్యతాపత్రములు మావద్ద ప్రచురించుటకు మానవులలో యెట్టిశక్తి గలదని గ్రంథములు శోధించువారికి తెలియకపోదు త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తి స్వర్గమునకు బంపకలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే యీసమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము.

మేలు బంగారు హనుమాన్ కవచము ఖరీదు రూ ౫—౦—౦ వెండిది ౩—౦—౦
రాగిది ౧—౦—౦
ప్రసిద్ధి నామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుఖర్చన్ను ...

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద
చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

[illegible] బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్డు

మూలధనము రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయినది ౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు ౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ మొ ౨-౦-౦ అంతస్గు మొత్తపు ప్రిమియముతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు [illegible] పాలసీలను [illegible] యివ్వగలము

చెక్కుల ద్వారా సేవింగ్సు బ్యాంకు లెక్కల నుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క [illegible] క్రొత్త సేవింగ్సు బ్యాంకు ను ప్రవేశపెట్టినాము అందుం[illegible] డబ్బును చెక్కుల ద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ... ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

రెసిడెన్సిరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి [illegible] అక్చ్యువరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాధవ. ఎం. ఎ. ఎ. ఐ. ఎ. గారు రాసంగిన అభిప్రాయము.

„బావాల్యసగు కష్టక సముదాయములకు [illegible] జనులకును ఇన్ష్యూరెన్సు [illegible] సహాయము గలుగజేయు [illegible] ఇన్ష్యూరెన్సు గురించియు [illegible] మొదలగు [illegible] బోధపఱచవలసిన [illegible] ఆవశ్యకమైయు [illegible] డాక్టరు పరీక్ష లేక శాస్త్రీయముగ స్వల్పవ్యయ పద్ధతులతో [illegible] ఇండస్ట్రియల్ [illegible]మ్యూరెన్సు [illegible] ఆచరణలోనికి తేవలసి అవసరమున్నది"

స్టార్ పాలసీయే యిట్టి అవుసరములను పూర్తిజేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకబారు ఇన్ష్యూరెన్సు కంపెనీలు అసంఖ్యాకము[illegible]గా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి గణితశాస్త్రవేత్తల (అక్చ్యువరి) యొక్క సహా[illegible] లేని యాకంపెనీల బారినుండి తప్పించుకొ[illegible] ప్రజలకు అవుసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. ఛీఫ్ సెక్రటరి హనుమకొండ బ్రాంచి ఆఫీసుకు వ్రాయుడు.



۴۲۶ ٹپہ خانہ نرسم پیٹھ (ورنگل)
جناب باپ ریڈی و شامل اوڈا صاحب مدیر



Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.